## జాతకం

ప్రతిదినం సూర్యోదయ, సూర్యాస్తమయ కాలాన్నిబట్టి ఒక గంట కాలం కలుపుకొని ఫలం చూడాలి. సూర్యోదయ, సూర్యాస్తమయ మధ్య కాలాన్ని 12వే భాగించగా ఎంతకాలం (టైమ్) వచ్చునో చూసుకుంటూ 12 కాలాలు చూసి ఫలాన్ని తెలుసుకోవాలి. అలాగే రాత్రి కాలం ఫలాన్ని చూసుకోవాలి. ఈ హోరా కాలము ఆపద అనే సముద్రాన్ని దాటించే పడవ వంటిది. ప్రయాణకాలంలో మంత్రిలాగా ఆలోచనలను తెలుపుతుంది. దీనికి మించిన శాస్త్రమే లేదంటారు పెద్దలు. ప్రతిరోజూ దీన్ని చూసి ప్రయాణించడం సమస్త కార్యాలు చేయం శుభం. శుభగ్రహ హోరలు శుభాన్ని, పాపగ్రహ హోరలు పాప ఫలాన్ని ఇస్తాయి.

# హోరాకాలంలో ఏం చేయొచ్చంటే...

**రవి:** దావాలు, అప్పీళ్ళు చేయడానికి, ఉత్తరాలు, దస్తావేజులకు, నోట్లు వ్రాయడానికి, సన్నానాలు కోరడానికి, కొనుటకు, తిరుగుటకు, ఉద్యోగం కొరకు అప్లికేషన్ పెట్టటానికి మంచిది. న్యాయమైన పనులకు, రాజకీయ వ్యవహారములు, అధికారులను కలుసుకోవడానికి, ఉద్యోగ ప్రయత్నాలు, వ్యవహారాలకు మంచిది.

**చంద్ర:** గృహారంభం, గృహప్రవేశం, నగలు ధరించడం, ఒకరివద్ద క్రొత్తగా ప్రవేశించడానికి, వ్యవసాయారంభం, తోటలు పాతడానికి, స్త్రీ సౌఖ్యం పొందటానికి, గొప్పవారిని దర్శించటానికి, నీటి ప్రయాణం చేయడానికి, కొత్త పాత్రల్లో భుజించడానికి మంచిది. నౌకాయానం, వ్యాపారులు ఉప్పు, ప్రత్తి, వెండి, కంచు, పశువులు, బెల్లం, పంచదార మొదలగు తెల్లరంగు వస్తువులు కొనుటకు మంచిది.

**కుజ:** పాప గ్రహం. కష్టనష్టాలు, చిక్కులు కలుగుతుంటాయి. ఏ మంచి పని ఆరంభించ కూడదు. విఘాతం, రక్త దర్శనం అవుతుంది. యుద్ధాలకు, సాహస కృత్యాలకు, భూ సంబంధమైన విషయాలు మాట్లాడుకోవడానికి, సువర్ణ, తామ్ర, కంబళి, రస మొదలయిన వస్తువులు కొనడానికి మంచిది. ఇందుకు సంబంధించిన వ్యాపారాలకు కూడా మంచిది.

**బుధ:** నూతన వర్తకం, దానికి సంబంధించిన వ్యాపారాలకు, విద్యకు సంబంధించిన పనులకు, సమస్త శుభకార్యాలకు, దస్తావేజులు మొదలైన వ్రాత పనులకు మంచిది, నూతన వ్యాపారం, ఆటలు, అప్పుతీర్చడం, ముద్రణ, సువర్ణం, వస్త్రాలు, ప్రత్తి, నూలు, చర్మం మొదలగు వ్యాపారాలకు మంచిది.

**గురు:** పిల్లలకు సంబంధించిన ఉయ్యాలలో పెట్టడం, ముక్కు చెవులు కుట్టడానికి, శుభాలకు, గొప్పవారిని దర్శించి బహుమతులు పొందడానికి. ఉద్యోగ సంబంధమైన విషయాలు, బాకీలు వసూలు చేయడానికి, ఏ వస్తువైనా కొనడానికి, లాటరీ, పజిల్స్ వేయడానికి, నూతన వస్త్రాలు ధరించడానికి, విద్యాసంబంధమైన సర్వ కార్యాలకు మంచిది. వివాహం, ఉప నయనం, అపతేవడం, తీర్థుడం, గ్రంథరచన, ఉద్యోగంలో చేరడానికి, స్త్రీ సౌఖ్యానికి మంచిది.

**శుక్ర:** సంబంధాలు నిశ్చయించడానికి, సంతకాలు పెట్టడానికి, ఔషధసేవకు, స్త్రీలతో మెలగడానికి, రైలు ప్రయాణానికి, నూతన వస్త్రాలు ధరించడానికి, సమస్త శుభకార్యాలకు, నిశ్చయ తాంబూలాలకు మంచిది. నువ్వులు, నూనె, మినుములు, ఇనుము, నేతి వస్తులు మొదలగు వ్యాపారాలకి మంచిది.

**శని:** భూమి అమ్మడానికి చాలా మంచిది. తైల సంబంధ వ్యాపారాలకు శుభం. మిగతా ఏ వ్యాపారాలకు పనికి రాదు. మద్యశాల (వైన్స్ షాపు) ఆరంభానికి, చౌర్యం, పొగాకు, దున్నలకు కాడిగట్టడం, తైల వ్యాపారాలు, గానుగ వేయడం, నీచ వృత్తికి మంచిది.

**తారాబలము...**

జన్మ నక్షత్రము నుండి నిత్య నక్షత్రము వరకు గణన చేసి 9 చే భాగించగా శేషము 1. జన్మతార, 2. సంపత్తార, 3. విప త్తార, 4. క్షేమతార, 5. ప్రత్యక్తార, 6. సాధనతార, 7. నైధనతార, 8. మిత్రతార, 9. పరమ మిత్రతార అగును. 2,4,6,8,9 తారలు శుభప్రదములు. 1,3,5,7 తారలు అశుభ ప్రదములు. జన్మతార యందు 3వ పాదము, విపత్తారయందు 1వ పాదము, ప్రత్యక్తారయందు 4వ పాదము నైధన తారయందు 2వ పాదము అశుభకరములు. కావున ఈ పాదములను కాక మిగిలిన వాటిని దాన పూర్వకముగ గ్రహించవచ్చును.

**తారా ఫలితములు...**

1. **జన్మతార:** దేహపీడ, కార్యహాని, చికాకులు.
2. **సంపత్తార:** ఆర్థిక సదుపాయం, బాకీల వసూలు, ఋణ సౌకర్యం, ఋణతీర్మానం, బ్యాంకు వ్యవహారాలు, కొనుగోళ్ళు, వ్యాపార వ్యవహార లాభం, వస్తుప్రాప్తి సౌఖ్యం, మనోవికాసం, ప్రయోజనసిద్ధి.
3. **విపత్తార:** ఆపద, అపాయం, గాయాలు, శ్రమ, నిర్బంధం, అనారోగ్యం, ఆందోళన, భయం, ఆటంకం, నష్టం, అవమానం, చిక్కులు, కష్టాలు, ప్రమాదాలు.
4. **క్షేమతార:** ఆరోగ్యం, సౌకర్యం, రక్షణ, భద్రత, ప్రయాణం, కష్ట విమోచనం, కార్యానుకూలత, శ్రేయోభిలాషుల సహకారం, నిరపాయ స్థితి, శుభకార్యం, నూతన కార్యారంభం.
5. **ప్రత్యక్ తార:** ఆశాభంగం, విపరీతాలు, దుఃఖం, నిరాశ, కార్యభంగం, ఆటంకాలు, ఓటమి, అవమానం, నష్టం, కష్టం, మనోవ్యాకులత.
6. **సాధన తార:** కార్యసాధన, ప్రయోజన సిద్ధి, ఆశయ సాఫల్యం, ఇష్ట వస్తు ప్రాప్తి, ద్రవ్య సదుపాయం, గుర్తింపు, రాణింపు, శ్రమకు ప్రతిఫలం.
7. **నైధన తార:** విరోధం, కలహం, వివాదాలు, పోటీలు, శత్రుభయం, ఒత్తిడి, వ్యతిరేకత, అవమానం, పరాజయం, పెద్దల విముఖత, వంచన, శోకం, అపాయం, ప్రమాదాలు.
8. **8, 9 మిత్ర పరమ మిత్ర తారలు:** పరిచయ లాభం, మిత్ర సహకారం, పెద్దల సుముఖత, శుభకార్యం, విందు వినోదాలు, వ్యక్తిత్వ వికాసం, సమర్థతకు రాణింపు, అనుకూల పరిణామాలు, పలుకుబడి.

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ....................................

పుట్టిన తేదీ : ....................................

పుట్టిన సమయం : ..............................

పుట్టిన ఊరు (మండలం) : ...................

ప్రశ్న : ....................................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి..

'జాతకం' 'సూర్య' ఆదివారం
సూర్యసౌధ, ప్లాట్ నెం: 22,
రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,
ఫ్యాక్స్: 040 2360 0024
sunday@suryaa.com

డా॥ ఈడుపుగంటి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు,
ఫోన్: 8143383814.
www.padmajaastro.com

## రాశిఫలం

**23-6-2013 నుండి 29-6-2013**



**మేషం: అశ్వని, భరణి, కృత్తిక 1వ పాదం** (చూ, చే, చో, లా, లీ, లూ, లే, లో, అ)

సంఘంలో పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. ఉద్యోగస్తులకు ఉద్యోగంలో ఉన్నతస్థితి వస్తుంది. విద్యార్థులు పట్టుదలతో అనుకున్న లక్ష్యం సాధిస్తారు. రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు భూముల విలువ పెరిగి అధిక లాభాలు సంపాదిస్తారు.



**వృషభం: కృత్తిక 2, 3, 5 పా॥ రోహిణి 4వ పా॥ మృగశిర 1, 2 పా॥** (ఈ, ఊ, ఏ, ఓ, వా, వీ, వూ, వే, వో)

భవిష్యత్తు కొరకు ఎక్కువ ధనం ఖర్చు చేస్తారు. సంగీత, నాటక కళారంగంలోని వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రయత్న కార్యాలు ఆలస్యంగానైనా పూర్తి అవుతాయి. శుభకార్య ప్రయత్నాలలో కొన్ని సమస్యలు ఎదుర్కొనవలసి వస్తుంది.



**మిథునం: మృగశిర 3, 4 పా॥ ఆర్ధ, పునర్వసు 1, 2, 3 పా॥** (కా, కీ, కూ, ఖాం, జా, చా, కే, కో, హా)

భార్యాభర్తల మధ్య ఎడబాటు వస్తుంది. జీవిత భాగస్వామి ఆరోగ్య విషయంలో తగిన శ్రద్ధ తీసుకోవాలి. వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యపరమైన ఖర్చులు పెరుగుతాయి. ఆత్మ రక్షణకు ఉపయోగపడే విద్యలు నేర్చుకుంటారు.



**కర్కాటకం: పునర్వసు 4 పా॥ పుష్యమి. అశ్లేష** (హీ, హూ, హే, హో, డా, డీ, డూ, డే, డో)

స్థిరాస్తులు అమ్మే ప్రయత్నం చేస్తారు. అర్ధాష్టమ శని ప్రభావం వలన మనస్సుకు కష్టం కలిగించే సంఘటనలు జరుగుతాయి. తల్లి ఆరోగ్యం క్షీణిస్తుంది. ప్రభుత్వ అధికారుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. పుత్ర సంబంధమైన వ్యథ. ఋణదాతలతో విరోధం.



**సింహం: మఖ, పుబ్బ, ఉత్తర 1 పా॥** (మా, మీ, మూ, మే, మో, టా, టీ, టూ, టే)

సినీరంగంలోని వారికి ప్రోత్సాహకరంగావుంటుంది. రాజకీయ నాయకులకు వారి అనుచరుల వలన చెడ్డపేరు వస్తుంది. మాతృవర్గం వారితో విభేదం. భూమికి సంబంధించిన గొడవలు పరిష్కారం అవుతాయి. కోర్టు వ్యవహారాల్లో జయం కలుగుతుంది.



**కన్య: ఉత్తర 2, 3, 4 పా॥, హస్త చిత్త 1, 2 పా॥,** (టో, పా, పీ, పూ, షా, ణా, ఠా, పే, పో)

కళాకారులకు ఆధ్యాత్మిక రంగంలో వారికి అభివృద్ధి కలుగుతుంది. బంధువుల రాకపోకలు ఎక్కువగా వుంటాయి. మీ ఆత్మీయులలో ఒకరికి ఆరోగ్యరీత్యా ఆందోళన కలిగిస్తుంది. నిరుద్యోగులకు కొద్దిపాటి వేతనంతో ఉపాధి అవకాశాలు కలుగుతాయి.



**తుల: చిత్త 3, 4 పా॥ స్వాతి, విశాఖ 1, 2, 3 పా॥** (రా, రీ, రూ, రే, రో, తా, తీ, తూ, తే)

రావలసిన ధనం చేతికి అందుతుంది. స్థిరాస్తులపైన, భూములపైన ఆదాయం లభిస్తుంది. మీ అష్టమి శత్రునికి ప్రమాదం జరుగుతుంది. న్యాయవాదులు ప్రత్యర్థులకన్నా ముందుంటారు. కుటుంబ పెద్దకు అనారోగ్య సూచనలు ఉన్నాయి.



**వృశ్చికం: విశాఖ 4 పా॥, అనురాధ, జ్యేష్ట** (తో, నా, నీ, నూ, నే, నో, యా, యీ, యూ)

స్థలమార్పిడి జరుగుతుంది. ప్రభుత్వ ఉద్యోగులకు శ్రమ ఒత్తిడి అధికం అవుతుంది. కళత్రంతో విభేదములు ఎక్కువవుతాయి. స్త్రీల నుండి సహాయం లభిస్తుంది. పరుష పదజాలంతో బంధువులను దూషిస్తారు.



**ధనుస్సు: మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా॥** (యే, యో, బా, బీ, భూ, ధా, భా, ఢా, బే)

ఋణాలు తీర్చే ప్రయత్నం చేస్తారు. స్థిరాస్తులపై పెట్టుబడి పెడతారు. అనారోగ్య సమస్యలు బాధిస్తాయి. రాజకీయ నాయకులకు నూతన పదవి లభిస్తుంది. ప్రజల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. తండ్రికి అనారోగ్యం కలుగుతుంది.



**మకరం: ఉత్తరాషాఢ 2, 3, 4 పా॥, శ్రవణం, ధనిష్ట 1, 2 పా॥** (బో, జా, జీ, జూ, జో, ఖా, గా, గీ)

అనారోగ్య సమస్యల నుండి బయటపడతారు. ప్రేమికులు మానసికంగా దూరం అవుతున్నాం అనే భావనకు గురవుతారు. అధికారుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయి. శుభకార్య ప్రయత్నాలు నెరవేరుతాయి.



**కుంభం: ధనిష్ట 3, 4 పా॥ శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా॥** (గూ, గే, గో, సా, సీ, సూ, సే, సో, దా)

మిత్రుల నుండి ముఖ్యమైన సమాచారం అందుతుంది. దైవ సంబంధ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారు. వృత్తి ఉద్యోగాలలో మీరు ఆశించిన బదిలీలు మార్పులు జరుగుతాయి. ప్రయాణాలు చేయునపుడు జాగ్రత్త అవసరం.



**మీనం: పూర్వాభాద్ర 4 పా॥, ఉత్తరాభాద్ర, రేవతి** (దీ, దూ, శ్యాం, ఝా, థా, దే, దో, చా, చీ)

భూముల క్రయవిక్రయాలు లాభసాటిగా ఉంటాయి. మిత్రులతో ఏర్పడిన విభేదాలు తొలగుతాయి. నూతన విషయాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తారు. నిరుద్యోగులు పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు.